ఎమ్మెల్యే లోకం మాధవి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-భోగాపురం: మండలంలో దిబ్బల పాలెం గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో బాధితులకు ఎమ్మెల్యే లోకం మాధవి ఆర్థికసాయం అందించారు. దిబ్బలపాలెంలో పెంటిమాని సీతమ్మ, రాము దంపతుల ఇల్లు పూర్తిగా దగ్ధం అయ్యింది. ఎమ్మెల్యే లోకం మాధవి జనసేన నాయకులతో కలసి ఆదివారం ప్రమాదం సంభవించిన ప్రదేశానికివెళ్లి బాధితులను పరామర్శించి పదివేల నగదు, రూ.10వేలు విలువచేసే నిత్యవసర సరుకులు అందించారు. అలాగే వారికి ప్రభుత్వం తరపు నుంచి ఇంటి నిర్మాణానికి తగిన సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మట్టా అయ్యప్ప రెడ్డీ, చెల్లిబోయిన నర్సింగ రావు, భోగాపురం మండల అధ్యక్షులు వందనాల రమణ, బొల్లు త్రినాథ్,నీలాపు ఈశ్వర రావు,శిరపు జయరాజ్,నీలపు బంగారు రెడ్డి, బైరెడ్డి రామకృష్ణ, మురళి, చిన్న,శివాజీ, ఒసుము సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వర్షం వస్తే పశువుల ఆసుపత్రి చెరువే..!

- శిథిలభవనంలో విదులకు ఆటంకం

- చర్యలు చేపట్టాలని కోరుతున్న వైద్యసిబ్బంది

విశాలాంధ్ర-జామి: మండల కేంద్రమైన జామిలోని ప్రభుత్వ పశువుల ఆసుపత్రి వర్షం వస్తే చెరువును తలపిస్తోంది. గోస్తనీనది ఒడ్డున నిర్మించిన ఈభవనం ఇప్పటికే శిధిలమయింది. వైద్యాధికారితోపాటు సిబ్బంది భయం భయంతో విదులు నిర్వహిస్తున్నారు. ఈనేపథ్యంలో వర్షాలు రావడంతో నీరు నేరుగా కార్యాలయం లోనికి వెళ్తోంది. అక్కడనుంచి బైటకు వెళ్ళే దారి లేకపోవడంతో ఆసుపత్రి అంతా చెరువులా మారుతోంది. దీంతో వర్షం వస్తే సిబ్బంది అంతా కార్యాలయంలోని విలువైన, మందులను, పత్రాలను భద్రపర్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలాగే వర్షం వస్తే అక్కడనుంచి ఖాళీ చేయాల్సి వస్తోంది. ప్రస్తుతం వర్షాకాలం కావడంతోపాటు రోజూ వర్షాలు పడుతున్నాయి. దీంతో సిబ్బంది ఆందోళన చెందుతున్నారు.

ఉన్నతాధికారులకు నివేదించాను : డా. ఎ. అప్పలనాయుడు

ఆసుపత్రి పరిస్థితిని పూర్తిగా ఉన్నతాధికారులకు నివేదించాను. అలాగే స్థానిక ప్రజ ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లాం. భవనం పూర్తిగా శిధిలం కావడంతో నూతన భవనం మంజూరు చేయాలని కోరుతున్నాం, అలాగే వర్షంనీరు లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని కోరుతున్నాం. విదులు నిర్వహించడానికి అవకాశం లేకుండా ఉంది.

దాతల సహకారం అభినందనీయం

ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: విజయనగరం పట్టణంలోని అశోక్ బంగ్లాలో టీడీపీ నాయకులు అవనాపు విజయ్, అవనాపు భార్గవి విజయవాడ వరద బాధితుల సహాయార్థం 50 వేల ఆర్థిక సహాయం చెక్కును ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతి రాజు మాట్లాడుతూ వరద బాధితుల సహాయార్థం టీడీపీ నాయకులు అవనాపు విజయ్ దంపతులు స్పందించడం అభినందనీయమన్నారు. దాతలు అందించిన సహాయ చెక్కులను ముఖ్యమంత్రి కి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

కుళాయి కనెక్షన్లకు దరఖాస్తు చేసుకోవాలి

కమిషనర్ పల్లి నల్లనయ్య

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: విజయనగరం నగర పరిధిలో కుళాయి కనెక్షన్లు పొందగోరు వారు సచివాలయం ద్వారా గాని, స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా గాని దరఖాస్తు చేసుకోవాలని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఓ ప్రకటనలో తెలిపారు. 200, 6000 రూపాయలు కుళాయి కనెక్షన్లు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కొళాయి కనెక్షన్లు పొందగోరు వారు సచివాలయంలో గాని ప్రజాప్రతినిధుల ద్వారా గాని దరఖాస్తు చేసుకున్నట్లయితే తక్షణమే తమ సిబ్బంది కుళాయి ఏర్పాటు చేసేందుకు అవసరమైన సామగ్రి వివరాలను అంచనా వేసి తెలియజేస్తారని వాటిని చెల్లించిన వెంటనే కులాయి కనెక్షన్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. అయితే ఇందుకోసం దరఖాస్తుదారుడు ఆస్తి పన్నులు దరఖాస్తు తేదీ నాటికి పూర్తిగా చెల్లించి ఉండాలని అన్నారు. ఒకవేళ అద్దెఇంట్లో ఉన్నట్లయితే దరఖాస్తుదారుని ఇంటి యజమాని ఆస్తి పన్నులు పూర్తిగా చెల్లించిన రసీదులు జత చేయవలసి ఉంటుందన్నారు. కావున కుళాయి కనెక్షన్లు పొందగోరు వారు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని పత్రికా ప్రకటన ద్వారా కోరారు.

ప్రధాన కాలువల్లో పూడికతీత పనులు

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ప్రధాన కాలువ ల్లో పూడికతీత పనులు చేపట్టారు. విజయనగరం నగరపాలక సంస్థ కార్యాలయ సమీపంలో ఉన్న ప్రధాన కాలువలతో పాటు ఆదిత్య థియేటర్, శివాలయం వీధి ప్రాంతాలలో కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాలను తొలగించి వేశారు. ఆయా ప్రాంతాలలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమ ఔన్నత్యాన్ని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మవారి సిరిమాను చెట్టుకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-డెంకాడ: ఉత్తరాంధ్ర కల్పవల్లి విజయనగరం పైడితల్లి అమ్మ వారి సిరిమాను చెట్టుకు ఆదివారం వేద పండితుల మంత్రోక్షణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం మండలంలోని పెదతాడి వాడ గ్రామం మజ్జి అప్పారావు కళ్ళంలో ఉన్న చింత చెట్టును అమ్మవారు సిరిమాను చెట్టుగా గుర్తించి పైడితల్లి అమ్మవారు ప్రధాన పూజారైన బంటు పల్లి వెంకట్రావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలతో బొట్టుపట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే లోకం నాగ మాధవి హాజరై పూజలు నిర్వహించి తమ ప్రాంత ప్రజలను చల్లగా చూడాలని కోరుకున్నారు. సందర్భంగా పూజారి వెంకట్రావు మాట్లాడుతూ సిరి మాను చెట్టు గుర్తింపు ప్రక్రియపూర్తయిందని, అమ్మవారి పండగకు మరో కీలక ఘట్టం పూర్తయిందని, తదుపరి మంచి ముహూర్తాన తరలించే ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉందన్నారు. ప్రత్యేకపూజలలో స్థానిక నాయకులు, గ్రామస్తులు, విరివిగా పాల్గొన్నారు.

విద్యార్థుల క్రమశిక్షణతో ప్రతిభ కనబరచాలి

విశాలాంధ్ర-లక్కవరపుకోట: విద్యార్థులు క్రమశిక్షణతో ప్రతిభ కనబరచాలని ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అంకా జోషుల శ్రీహరి శర్ ఆధ్వర్యంలో శుపద 21వ వార్షికోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆమె మాట్లాడుతూ ప్రతి మండలంలో సుపథ ఆధ్వర్యంలో పిల్లలకు సత్ప్రవర్తన కలిగే విధంగా ఉండాలని ఆ దిశగా ఆడపిల్లలు సాంస్కృతిక రంగాలలో ముందుండాలని తెలిపారు అనంతరం విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీనాథ్ పెద్దబాబు, జి ఎస్ నాయుడు, అనకాపల్లి చెల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పోటీతత్వాన్ని అలవరచుకోవాలి

సెంచూరియన్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొ॥ ప్రశాంత కుమార్ మహంతి పిలుపు

విశాలాంధ్ర-నెల్లిమర్ల: విద్యార్థులకు ఉద్యోగావకాశాలు పెరగాలంటే వారిలో పోటీతత్వం అలవడాలని సెంచూరియన్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి పిలుపునిచ్చారు. ఆదివారం విశ్వవిద్యాలయంలో తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ పరిశ్రమల్లో విద్యార్థులు ఎంపిక కావాలంటే వారిలో సామర్థ్యాలు, నైపుణ్యాలు పెరగాలని అన్నారు. అందుకు అనుగుణంగా ఇక్కడ విద్యార్థులకు బూట్ క్యాంప్ లు , హెక్తాన్లుతో పాటు వారికి అవసరమైన శిక్షణలు ఇస్తొన్నామని వివరించారు. రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి మాట్లాడుతూ మీ పిల్లలపట్ల మరింత శ్రద్దవహించాలన్నారు. విద్యార్థులు ఎలా చదువుతున్నారో ఎప్పటికపుడు తెలుసుకోవాలన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉద్యోగాలు వచ్చే విధంగా శిక్షణ ఉండాలని కోరారు. మరొకరు ఫొరెన్సిక్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు సరఫరా చేయాలని కోరారు. ఇంకొకరు మాట్లాడుతూ సిఎస్ఇతోపాటు మిగిలిన కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చేవిధంగా శిక్షణనివ్వాలని కోరారు. దానికి వైస్ ఛాన్సలర్ స్పందిస్తూ అందరికీ ఉద్యోగాలు వచ్చేవిధంగా కృషి చేస్తొన్నామని వివరించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థుల సిలబస్ ను రూపొందించామన్నారు. డీన్ డాక్టర్ సన్నీదయోల్, డీన్ డాక్టర్ పుష్పలత, ఐక్యూఎసి హెచ్ఒడి ప్రొఫెసర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు విశ్వవిద్యాలయంలో అమలు చేస్తొన్న కోర్సులు, ప్రగతి గురించి వివరించారు. డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ఎస్ వర్మ, గ్రామ్ తరంగ్ సిఇఒ బాబుశంకర్, డీన్ విజయ్ బాబు, ప్రొఫెసర్ పీఎస్వీ రమణారావు, డాక్టర్ దీపక్, అధ్యాపకులు, పలువురు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కొండగుంపాంలో విద్యుత్ పునరుద్ధరించాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల : నెల్లిమర్ల మండలం కొండగుంపాంలో విద్యుత్ ను పునరుద్ధరించాలని టిడిపి, జనసేన నాయకులు పతివాడ గోవిందరావు, మొయిద లక్ష్మణరావు కోరారు. నెల్లిమర్ల విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద గ్రామస్తులు ఆదివారం ఆందోళన చేపట్టారు. శనివారం సాయంత్రం ఈదురుగాలకు విద్యుత్ సరఫరాకు ఆటంకం ఏర్పడిందని చెప్పారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయి 24 గంటలు దాటినప్పటికీ పునరుద్ధ రించలేదన్నారు. సచివాలయ జూనియర్ లైన్ మేన్ వినియోగదారులపై అసభ్యకర పదజాలంతో దూషిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యతోపాటు నైతిక విలువలు, సాంస్కృతిక సాంప్రదాయాలపై అవగాహన కల్పించాలి

ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి

విశాలాంధ్ర-వేపాడ: విద్యార్థుల భావితరాల భవిష్యత్తుకై విద్యతోపాటు నైతిక విలువలు, సాంస్కృతిక సాంప్రదాయాలపై అవగాహన కల్పించాలని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి సూచించారు. లక్కవరపుకోట మండల కేంద్రం ఎల్ కోటలో ఆదివారం శ్రీ హరిశర్మ ఆధ్వర్యంలో జరుగుతున్న సుపథ 21వ వార్షికోత్సవం, ప్రతిభా పరీక్షలు కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి పాల్గొన్నారు..ప్రతి మండలంలో సుపథ కార్యక్రమాలు నిర్వహించి చిన్నారులకు విద్యతో పాటు నైతిక విలువలను ఆడపిల్లలకు సాంస్కృతి సంప్రదాయాలు మానవతా విలువల పరిరక్షణ హిందూ దైవోత్వాన్ని పెంపోదించడం లాంటి ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తున్నారన్నారని సుపద సభ్యులు తెలిపారు. చిన్నారులకు విద్యతో పాటు విలువలను నేర్పించాలనే పట్టుదలతో కొన్ని సంవత్సరాలుగా తన సొంతనిధులతో శ్రీహరి పంతులు ఈ కార్యక్రమాన్ని చేస్తున్నార న్నారని అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీనాదు పెదబాబు, ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షులు జీఎస్ నాయుడు,ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శి చక్కా కిరణ్, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు అనకాపల్లి చెల్లయ్య, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు పొట్నూరు అప్పలరాజు(సాయిరాం), బంగారు నాయుడు గనివాడ,పెదగాడ రాజు,రవి,బిశెట్టి మోహన్, బత్తుల సన్యాసి రావు మరి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

టిటిడి ద్రోహులను కఠినంగా శిక్షించాలి

మాజీ విప్ గద్దె బాబురావు డిమాండ్

విశాలాంధ్ర-చీపురుపల్లి: తిరుమల తిరుపతి దేవస్థానం ప్రసాదం లడ్డూలలో కల్తీ కి పాల్పడిన ద్రోహులను కఠినంగా శిక్షించాలని మాజీ విప్ బాబురావు డిమాండ్ చేశారు. ఆదివారం గద్దె తన స్వగృహములో విలేకరులతో మాట్లాడారు. ఆపదమొక్కులవాడు,కోరిన కోర్కెలు తీర్చే దేవుడిగా, ప్రపంచ ఖ్యాతిగాంచిన తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామికే ఇంతటి అపచారం, అపవాదు, కష్టం, కలిగితే ఇంకే భగవంతుడికి చెప్పుకోవాలని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. టీటీడీ పాలకవర్గం నిర్లక్ష్యం కారణంగానే ఇంతటి ఘోరం జరిగిందని ఆయన అన్నారు. గత ప్రభుత్వం నియమించిన టీటీడీ పాలక మండలి అవినీతి కారణంగానే ఇంతటి ఘోరం జరిగిందన్నారు. ఏ ఆర్ డైరీ వారు రివర్స్ టెండరింగ్ పేరుతో నెయ్యిని తక్కువ ధరకు సరఫరా చేయడానికి అంగీకరించినప్పుడే పాలకమండలి అనుమానించాల్సిన అవసరం ఉందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా కనీసం అలిపిరి వద్ద కూడా వాహనాల తనిఖీ జరగలేదన్నారు. టీటీడీ పాలకవర్గంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,సుబ్బారెడ్డి,కరుణాకర్ రెడ్డి, వంటి నాయకుల సహకారంతోనే జరిగిందన్నారు. ప్రపంచ స్థాయిలో భక్తులు కలిగిన టీటీడీ లడ్డు ప్రసాదంలో జరిగిన అక్రమాల పైన అత్యున్నత స్థాయి దర్యాప్తు జరపాలన్నారు. రోజువారి కోట్లాది రూపాయల ఆదాయం కలుగుతున్న టీటీడీ డబ్బులను గతంలో పేరుగాంచిన బ్యాంకుల్లో డిపాజిట్ చేసేవారన్నారు. వైసిపి పాలనలో గుర్తింపు లేని బ్యాంకుల్లో సైతం కోట్లాది రూపాయలను పాలకవర్గం డిపాజిట్లు జరిపి కాలం గడుపుతుంది అన్నారు. ఏడుకొండల వెంకన్నగా పేరుగాంచిన వెంకటేశ్వర స్వామికి ఏడుకొండలు ఆస్తి ఉన్నప్పటికీ, వైయస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలన సమయంలో వాటిలో రెండు కొండలు మాత్రమే టీటీడీవని, మిగిలిన 5 టీటీడీ కావని జీవో నెంబర్ 145 ని తీసుకువచ్చారన్నారు. ప్రజలంతా పూర్తిస్థాయి లో వ్యతిరేకించడంతో ఆ జీవోను రద్దు చేశారన్నారు. జీవోను అమలు చేసిన కొద్ది రోజులకి తిరుమల తిరుపతి వెంకన్న ఆ ప్రభుత్వానికి తగిన ప్రతిఫలం చూపించారని గద్దె ఎద్దేవా చేశారు. దేవునితో ఆటలాడే వారికి ఎవరికీ పుట్టగతులు ఉండవన్నారు. ప్రసాదం లడ్డూలలో కల్తీలకు పాల్పడి టీటీడీ దేవస్థానాన్ని అపవిత్రం చేశారన్నారు. సూర్యగ్రహణం, చంద్రగ్రహణం, సమయాల్లో మాదిరిగానే వేదపండితుల సలహాలను తీసుకుని అవసరమైతే దేవస్థానం సేవలను ఒకటి లేదా రెండు రోజులు మూసివేసి తిరుమల తిరుపతి దేవస్థానాన్ని సంపూర్ణ శుద్ధి జరిపించాలని గద్దె బాబురావు అభిప్రాయపడ్డారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో ఇంతటి అక్రమాలకు పాల్పడిన వారి పైన ప్రపంచ స్థాయిలో ప్రతి ఒక్కరు మెచ్చుకునే విధంగా కఠిన స్థాయి శిక్షణ అమలు చేయాలని ఈ సందర్భంగా గద్దె బాబురావు డిమాండ్ చేశారు.

ప్రజల పక్షాన టీడీపీ : ఎమ్మెల్యే బేబీ నాయనా

విశాలాంధ్ర-రామభద్రపురం: తెలుగు దేశం ప్రభుత్వం ఎల్లవేళలా ప్రజల పక్షాన నిలబడుతుందని బొబ్బిలి శాసనసభ్యులు రావు వెంకట కుమార కృష్ణ రంగారావు అలియాస్ బేబీ నాయన అన్నారు. ఆదివారం కొట్టక్కి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వము అనే కార్యక్రమంలో భాగంగా ఇంటి ఇంటి కి వెళ్లి స్టిక్కర్లను అతికి చారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల అభివృద్ధే తమ ముఖ్యమని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా ఒక్కొక్కటి నెరవేర్చుకుంటూ మన ముఖ్యమంత్రి వస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి అయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకొని నాయకులు నిత్యం ప్రజల్లో ఉండాలని అన్నదే చంద్రబాబు ప్రధాన ఉద్దేశమని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 3వేలు ఉన్న పింఛన్‌ను రూ. 4 వేలకు పెంచారన్నారు. ఒకటో తేదీన సచివాలయం సిబ్బందితో ఈ పింఛను పంపిణీ చేశారన్నారు. అన్నదాతలకు అండగా1674.47 కోట్ల రూపాయలు విడుదల చేశారన్నారు. గ్రామ పంచాయతీల బలోపేతానికి 1452 నిధులు సర్పంచులు ఖాతాలలో జమచేశారని తెలిపారు. అలాగే కొట్టక్కి గ్రామంలో స్థానిక నాయకులు ముల్లు రాంబాబు తమ దృష్టికి కొన్ని సమస్యలను తీసుకువచ్చారని వాటినీ పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.కార్యక్రమంలో తెర్లాం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తెంటు లక్ష్మినాయుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ, మండల టిడిపి అధ్యక్షులు కరణం విజయభాస్కర్, మామిడివలస ఎంపిటిసి తిరుపతి నాయుడు, అప్పలరాజుపేట మాజీ సర్పంచ్ కర్రోతు తిరుపతిరావు, సర్పంచ్ ప్రతినిధి ఎంకన్న, రొంపిల్లి ఎంపీటీసీ భవిరెడ్డి శంకర్రావు, రామభద్రపురం సర్పంచ్ రవ్వ ఈశ్వరరావు, రామభద్రపురం ఎంపీటీసీ 2 వసంతల తిరుపతిరావు, ఎంపీటీసీ 3 బవి డ్డి చంద్ర, తారాపురం ఎంపీటీసీ ప్రతినిధి బెవ ర చిన్నారావు, తారాపురం తెలుగుదేశం పార్టీ నాయకులు బెవర సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తా

నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి

విశాలాంధ్ర-డెంకాడ: నెల్లిమర్ల నియోజవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తానని నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని మోపాడ గ్రామంలో ఇదిమంచి ప్రభుత్వం అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే లోకం నాగమాధవి ముందు గా గ్రామంలో నున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో సత్కరించారు. అలాగే పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కలను ఆమె చేతుల మీదుగానాటారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ ఆర్థిక సంక్షోభంలోనూ సంక్షేమం అభివృద్ధికి రెక్కల కట్టి ఈ ప్రభుత్వం నడిపిస్తుందన్నారు. ముఖ్యమంత్రి ఎంతో అనుభవమైన వ్యక్తి కావడంతో సంక్షేమము అభివృద్ధి సమపాలల్లో నడుపుతున్నారని కొనియాడారు. ఇప్పటికే ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తున్నారని తెలిపారు. పేదలకు అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసి వారి కడుపు నింపుతున్నారని, వృద్ధులకు, విడోలకు, వికలాంగులకు, పింఛన్లు పెంచి ఇవ్వడం జరిగిందని అంతేకాకుండా ఏరియర్స్ సహా అందజేసిన ఘనత కూటం ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. నెల్లిమర్ల నియోజవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని మరోసారి ఉద్ఘాటించారు. అనంతరం గ్రామానికి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మొట్టమొదటిసారిగా మోపాడ గ్రామానికి రావడంతో గ్రామ నాయకులు బంటుపల్లి రామనాయుడు, మురళి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల నియోజవర్గం ఇంచార్జ్ కర్రోతు బంగార్రాజు, నెల్లిమర్ల నియోజకవర్గం సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర రావు, మండల పార్టీ అధ్యక్షులు పల్లె భాస్కరరావు, మాజీ జడ్పిటిసి కంది సూర్యనారాయణ, విజయనగరం పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కలిదిండి పాణిరాజు, మండల ప్రత్యేక అధికారి జమదగ్ని, ఎంపీడీవో డిడి స్వరూపారాణి, తాసిల్దార్ పద్మావతి, వ్యవసాయ శాఖ అధికారి పూడి నిర్మల, ఇతర శాఖ అధికారులు నాయకులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర నిర్మాణంలో ప్రజా భాగస్వామ్యం మంచిపరిణామం

ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 100 రోజుల పాలన ఎంతో గర్వంగా ఉందని స్థానిక శాసన సభ్యురాలు పూసపాటి అదితి గజపతిరాజు పేర్కొన్నారు. ఈరోజు స్థానిక 21వ డివిజన్ నాగవంశం కళ్యాణ మండపం వద్ద నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న ప్రజోపయోగ కార్యక్రమాలను వివరిస్తూ స్టిక్కర్లు, కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి ఆమె మాట్లాడుతూ ఎన్నికల హామీలను నెరవేరుస్తూ ఇది మంచి ప్రభుత్వంగా చంద్రబాబు నాయుడు తీర్చిదిద్దుతున్నారని అన్నారు. 100 రోజుల్లో 150 అన్నా క్యాంటీన్లను పునః ప్రారంభించడం జరిగిందన్నారు. ఏ ఒక్కరూ ఆకలితో ఉండకూడదన్న ఆశయంతో స్వర్గీయ ఎన్టీ రామారావు రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని అమలు చేశారని అన్నారు. పింఛన్ 4 వేలకు పెంచి ఒకటో తేదీనే అందిస్తున్న మంచి ప్రభు త్వం మనదని అన్నారు. ఉద్యోగ అవ కాశాలు మెరుగు పరిచేందుకు మంత్రి కొండ పల్లి శ్రీనివాస్ నేతృత్వంలో బృందం ఎంతగానో శ్రమిస్తోం దన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 13వేల గ్రామాల్లో స్వర్ణ గ్రామసభలు నిర్వహించడం విశేషం అన్నారు. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం ద్వారా సోలార్ ఎనర్జీ ఉత్పత్తికై ప్రజలు చైతన్యవంతులు కావాలన్నారు. వనం మనం పథకం కింద 17 వేల మొక్కలను నాటనున్నామని చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలన్నారు. వికసిత్ భారత్ ద్వారా స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 ప్రణాళికలకు రూపకల్పన జరుగుతుందన్నారు. భవిష్యత్తులో స్వర్ణ విజయనగరంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా అందరూ సమిష్టి కృషి చేయాలన్నారు. విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ 100 రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. స్వర్ణాంధ్రప్రదేశ్ ఏ 2047 పై ప్రజల కు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఇందుకోసం తమ సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజల నుండి సూచనలు సలహాలుసేకరిస్తారని చెప్పారు. ప్రజల వద్దకు వచ్చే తమ సిబ్బందికి రాష్ట్ర నిర్మాణంలో భాగస్వామ్యం అయ్యేవిధంగా తగు సూచనలు సలహాలను అందివ్వాలని ప్రజలను కోరారు. అలాగే ఇంటింటికి వచ్చే సమయంలో ఓటిపి ద్వారా సమాచార సేకరణకు రూపకల్పన చేయబడిందని చెప్పారు. అందువల్ల ఓటిపి ద్వారా మీ యొక్క సూచనలు సలహాలు చెప్పడం వల్ల ఎటువంటి ఇబ్బందులు తలెత్తవని స్పష్టం చేశారు. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణంలో ప్రజల సూచనలు భవిష్యత్తులో గర్వపడే విధంగా ఉంటాయని గుర్తుంచుకోవాలన్నారు. స్వర్ణాంధ్ర నిర్మాణంలో ప్రజా భాగస్వామ్యం మంచిపరిణామమని అన్నారు.సేకరించిన సమాచారాన్ని క్రోడీకరించి పటిష్టమైన ప్రణాళికను రూపొందించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కనకల మురళీమోహన్, ప్రసాదుల వరప్రసాద్, కాళ్ళ గౌరీ శంకర్, అవనాపు విజయ్, గాదు అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

అభ్యుదయ విద్యాసంస్థల ఆధ్వర్యంలో వరద బాధితుల సహాయ కార్యక్రమాలకు విశేష స్పందన

విశాలాంధ్ర-బొబ్బిలి: విజయవాడ వరద బాధితుల కోసం స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి సహాయం చేస్తున్నారు.వారికి అండగా ఉండేందుకు పలు సహాయక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బొబ్బిలి అభ్యుదయ విద్యా సంస్థలు, అభ్యుదయ ఫౌండేషన్, గజపతినగరం సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ మరియు షికారుగంజి అమ్మ సేవ ఫౌండేషన్ సంయుక్తంగా విజయవాడ వరద బాధితుల కోసం ఆదివారం విజయవాడ చేరుకుని సహాయం చేశారు. నగరంలోని సింగ్ నగర్,రాజరాజేశ్వరిపేటలో పర్యటించి 300 మందికి నిత్యావసరాలు,బట్టలు,50 మంది పిల్లలకు పుస్తకాలు,వృద్ధులకు మందులు తో కూడిన కిట్లను బాధితులకు పంపిణీ చేశారు. అదేవిధంగా గుంటూరు జిల్లాలోని తుళ్ళూరు మండలంలో తాళ్లాయిపాలెం పంచాయతీ లోని లంక గ్రామం నివాసితుల ఇళ్ళకు వెళ్ళి సందర్శించి, కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమం చేయడానికి ముందుకు వచ్చి సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.అభ్యుదయ విద్యాసంస్థలు,అభ్యుదయ ఫౌండేషన్ అధ్యక్షురాలు డా.చింత శారద,సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సాయి కుమార్, సాయి రేవంత్,అమ్మ సేవ ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సురేష్,సాయి ,సభ్యులు ఈశ్వరరావు, లక్ష్మణ్,శివ సూర్య,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి స్కూల్ గేమ్స్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: విజయనగరం నియోజవర్గ పరిధిలో అండర్ 14, అండర్ 17 క్రీడా పోటీలు సోమ వారం విజ్జి మైదానంలో ఉదయం 9 గంటలకు ప్రారంభం కానున్నాయి. స్థానిక శాసనసభ్యులు అదితి విజయలక్ష్మి గజపతిరాజు ఈ ఫొటోలను ప్రారంభించనున్నారని స్కూల్ గేమ్స్ కార్యదర్శి కే కృష్ణంరాజు తెలిపారు.

గొర్రె పిల్లలపై కుక్కలు దాడి

24 గొర్రె పిల్లలు మృతి

విశాలాంధ్ర-గుర్ల: చోడవరం గ్రామంలో ఆదివారం గొర్రెల దొడ్డిలో ఉన్న గొర్రెపిల్లలు పై కుక్కలు దాడిచేసాయి. ఈ దాడిలో 24 గొర్రెపిల్లలు మృతిచెందిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన నక్క చిన్న అనే రైతుకు చెందిన గొర్రెలను మేతకు తోలుకొని వెళ్లగా గొర్రె పిల్లలను దొడ్డిలో ఉంచారు. అయితే గ్రామంలో తిరుగుతున్న సుమారు పదికుక్కలు ఒక్కసారిగా దాడి చేయడంతో 24 గొర్రె పిల్లలు మృతిచెందాయి. దీంతో బాధితుడు చిన్న లబోదిబోమంటున్నాడు.

రెండు ఇసుక ట్రాక్టర్లపై కేసు నమోదు

విశాలాంధ్ర-రేగిడి: రేగిడి ఆమదాలవలస మండలం నాగావళి నదీ పరివాహక ప్రాంతాల నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లపై ఆదివారం రేగిడి ఎస్సై నిలావతి వారి సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేపడుతున్నట్లు ఆమె వెల్లడించారు.

ఎమ్మెల్యే కోళ్ళను మర్యాదపూర్వకంగా కలిసిన డీఎస్పీ

విశాలాంధ్ర-వేపాడ : శృంగవరపుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారిని విజయనగరం జిల్లా నూతన డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన జి. శ్రీనివాసరావు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో శాంతిభద్రతల విషయంలో రాజీ లేకుండా పనిచేయాలని డీఎస్పీ జి.శ్రీనివాసరావుని ఎమ్మెల్యే కోరారు. అలాగే నియోజకవర్గంలో శాంతి భద్రతలే తమకు ముఖ్యమని పార్టీలకు అతీతంగా పనిచేయాలని సూచించారు.

పవిత్ర దేవాలయం ప్రతిష్ట దిగజార్చే కుట్ర దారుణం..

విశాలాంధ్ర-దత్తరాజేరు : భారతదేశంలో అతి పవిత్రమైన దేవాలయాలలో తిరుమల తిరుపతి దేవస్థానం ఒకటని, పవిత్రతను దిగజార్చే కుట్రలో భాగమే లడ్డు ప్రసాదాలను అపవిత్రం చేయడమని అంతర్జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా కార్యదర్శి మిత్తిరెడ్డి ఈశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలాంటి పవిత్రమైన దేవాలయంలో లడ్డు ప్రసాదంలో గత ఐదేళ్లలో కల్తీ నెయ్యి వాడడం జరిగిందని నిపుణులు చెబుతున్నారని . ఇది నిజంగా రాక్షస ప్రవృత్తి గల వ్యక్తులు చేసే పనని అన్నారు. భక్తుల మనోభావాలతో రాక్షస క్రీడా ఆడడమే కాకుండా హైందవ సమాజంపై తిరిగి దాడికి దిగారని, అలాంటి వ్యక్తులను కఠినంగా శిక్షించడానికి డబుల్ ఇంజన్ గల ఎన్డీఏ ప్రభుత్వాలు చట్టాలకు పదును పెట్టాలని అన్నారు.

26 నుండి శ్రీ రామాయణ శంఖారావం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామానారాయణం ప్రాంగణంలో ఈ నెల 26వ తేదీ నుండి 29వ తేదీ వరకు శ్రీ రామాయణ శంఖారావం పేరిట మహోన్నత కార్యక్రమం నిర్వహించ నున్నామని ఎన్ సి ఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ రోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉత్సవ ఆహ్వానపత్రులను ఆవిష్కరించి మాట్లాడుతూ 26వ తేదీ సాయంత్రం 5గంటలకు వాల్మీకి రీసెర్చ్ సెంటర్ ను మాజీఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు. ఆ రోజు కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు, మాజీ రాజ్యసభ సభ్యులు టిజి వెంకటేష్, తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఉపకులపతి జి ఎస్ ఆర్ కృష్ణమూర్తి, చిలుకూరు బాలాజీ టెంపుల్ కన్వీనర్ సౌందర రాజన్ రంగరాజన్, రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, విజయ నగరం ఎమ్మెల్యే అదితి గజపతి రాజు తదితరులు పాల్గొంటారని అన్నారు. 27వ తేదీ ఉదయం 8 గంటల 30 నిమిషాల నుండి వాల్మీకి రామాయణంపై మహా సదస్సు ప్రారంభమౌ తుందని, సదస్సు 3 రోజుల పాటు కొనసాగుతుందని అన్నారు. 29వ తేదీన ముగింపు వేడుకల్లో ద్విసహస్రావధాని మాడుగుల నాగఫణిశర్మ, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్రమంత్రులు అచ్చెన్నాయుడు, కొండపల్లి శ్రీనివాస్, సినీనటుడు సాయికుమార్ తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో నీరజ వల్లి ,తవాస్మి అకాడమీ కి చెందిన ఆర్ శ్రీరామ చక్రధర్ ,శారదా దీప్తి , జాహ్నవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నెల్లిమర్ల ఎస్ఐ గణేష్ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నెల్లిమర్ల ఎస్సైగా బి గణేష్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కేంద్రంలో డీసీఆర్బీ ఎస్ఐ గా పనిచేసిన ఆయన బదిలీపై విచ్చేశారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ రామ గణేష్ దిశ పోలీసుస్టేషన్ కు బదిలీ అయ్యారు. నగరపంచాయతీ, మండలంలో శాంతిభద్రతలకు భంగం వాటిల్లకుండా చూస్తానని అన్నారు.

ఏడు గ్రామాల్లో వేడుకగా పశువుల పండగ

గుడిల వద్ద బారులుతీరిన భక్తులు, పశువులు

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని ఏడు గ్రామాల్లో పశువుల పండగలను ఆదివారం వేడుకగా జరిపారు. మండల కేంద్రం వేపాడ, వల్లంపూడి, దబ్బిరాజుపేట, ఆకులసీతంపేట, జగ్గయ్యపేట, జాకేరు, రాయుడుపేట తదితర గ్రామాలలో పశువుల చల్లదనం కోసం ప్రత్యేకంగా పండగ మహోత్సవంలను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని పెద్దలు అమ్మవార్లను వెంటబెట్టుకొని పసలమ్మ గుడిల వద్దకు పశువులను చేర్చి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దబ్బిరాజుపేట గ్రామంలో గ్రామ పెద్దలు కోన సత్యం, దండుపాటి సత్తిబాబు, జొన్నపల్లి రమణ, ఏడువాక దేముడు తదితరుల సారథ్యంలో డప్పు వాయిద్యాలతో గ్రామం లోని భక్తులు అధిక సంఖ్యలో ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవారికి పూజలు నిర్వహించారు. అలాగే ఆయా గ్రామాల్లో రైతులు చుట్టాలుబంధువులు,ఆడపడుచులు, అల్లుళ్లను పిలుచుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకొని ఆనందంగా గడిపారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం

విశాలాంధ్ర - తెర్లాం: తెర్లాం శాఖ గ్రంథాలయంలో ఆదివారం చదవడం మాకిష్టం అనే కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ పుస్తక పఠనంవల్ల విద్యార్థి విద్యార్థులకు మేలు జరుగుతుందని రిటైర్డ్ ఎంఈఓ ఎమ్ సత్యన్నారాయణ అన్నారు. ఆదివారం విద్యార్థులకు గణితంలో మెళకువలు నేర్పించారు. ఇతిహాస గ్రంథాలు, నీతి కథలు, అధ్యాత్మిక కథలు చదివించారు. అలాగే బొమ్మలు గీయడం, కథలు చెప్పడం చేశారు. పుస్తక పఠనం చేయ డం వల్ల పుస్తకం అనేది ఎంతో విలువైనది అని ప్రతి రోజు ఏదో పుస్తకం చదివేల చూసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మానికి హైస్కూల్ టీచర్ కే. విస్సు పాల్గొన్నారని స్థానిక గ్రంథాలయ ఆదినారి సి హెచ్. కేషణమూర్తి తెలిపారు.

ఆర్ఓబి పనులను అడ్డుకుంటాం

ఆందోళనకు సిద్ధమవుతున్న ఆరు గ్రామాల ప్రజలు

విశాలాంధ్ర-చీపురుపల్లి : నివాసాలకు, తమ గ్రామాలకు రహదారి మార్గాన్ని చూపకపోతే రైల్వేబ్రిడ్జి నిర్మాణ పనులను అడ్డుకుంటామంటూ చీపురుపల్లి పట్టణ పరిధిలోని రిక్షా కాలనీ కొత్త అగ్రహారం ప్రాంతాలతో పాటు జి అగ్రహారం మెట్టకాలనీ వైయస్సార్ కాలనీలతో పాటు మరో నాలుగు గ్రామాల ప్రజలు ఆందోళనకు సిద్ధమవుతున్నారు. చీపురుపల్లి కొత్త అగ్రహారం వద్ద నిర్మాణం జరుగుతున్న రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనుల పట్ల పలువురు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకించి నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతూ రిక్షా కాలనీ కొత్తగ్రహారం కే.ఎల్ పురం ప్రాంతాలకు వెళ్లే రహదారిని మూసేస్తూ నిర్మాణం జరపడం పట్ల ఆయా గ్రామాల ప్రజల అభ్యంతరం వ్యక్తం చేసి నిర్మాణపు పనులను నిలుపుదల చేయాలని ఆందోళన చేపట్టారు. ఈ రహదారి గుండా రిక్షా కాలనీ కొత్త అగ్రహారంతోపాటు కెల్ పురం,కందిపేట గ్రామాలకు కూడా రహదారి ఉపయోగపడుతుందని, అటువంటి ప్రధాన రహదారిని మూసేయడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో తమ ఇబ్బందులు గురవుతామంటూ పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొత్త అగ్రహారం ప్రాంతంలో ఉన్న బాలికల ఉన్నత పాఠశాలకు కూడా వెళ్ళవలసిన విద్యార్థులు ఇదే రహదారిని ఉపయోగిస్తున్నారు. ఆ రహదారి లేకుండా రైల్వే అధికారులు బ్రిడ్జి నిర్మాణం పనులు జరిగితే పలు గ్రామాలు ప్రజలు ఇబ్బందులు పడవలసి వస్తుందంటూ పలువురా ఆందోళనకు సిద్ధమవుతున్నారు. ఇటీవల చేసిన ఆందోళన పట్ల స్థానిక పోలీస్ అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్న గుత్తేదారులను పిలిపించి రహదారి మార్గాన్ని సుగమనం చేయాలని సూచించారు. ఎన్నో గ్రామాలకు ఉపయోగపడుతున్న రహదారిని నిర్మించి తమకు న్యాయం చేయాలంటూ పరువు కోరుతున్నారు.

యథేచ్ఛగా రహదారి ఆక్రమణ...!

పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలు...
పేరుకుపోతున్న మురికి కాలువలు..
అధికమవుతున్న రోగాలు...

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి పట్టణ ప్రధాన కేంద్రంలోని ప్రధాన రహదారి రోజు రోజుకి ఆక్రమణకి గురవుతున్నప్పటికీ సంబంధిత అధికారులు గానీ, పాలకులు గానీ, పట్టించుకోవడం లేదంటూ పలువురు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రోడ్డు ఆక్రమణకు గురికావడంతో రోజురోజుకీ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యల కారణంగా చిన్నచిన్న ప్రమాదాలు జరుగుతున్నాయంటూ పలువురు ఆందోళన చెందుతున్నారు. చీపురుపల్లి పట్టణంలో శివారు నుంచి ఆంజనేయపురం ప్రాంతం సరిహద్దు నుండి చీపురుపల్లి నుండి రాజాం పోయే ప్రధాన రహదారి పట్టణంలోని గాంధీబొమ్మ సెంటర్ వరకు యదేచ్ఛగా ఆక్రమణలకు గురవుతున్నాయని పలువురు విమర్శిస్తున్నారు. ఈ ప్రాంతంలో సుమారు 50 అడుగుల వెడల్పు మేర రహదారి ఉన్నప్పటికీ రోడ్డునకు ఇరువైపులా ప్రధాన కాలువలు నిర్మాణం జరిగినప్పటికీ కాలువల పైన సిమెంట్ కప్పులు వేసి మరి రోడ్డును ఆక్రమించుకొని పలువురు వ్యాపారస్తులు యదేచ్ఛగా వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. కాలువల పైన పలకలు వేయడంతో పాటు రహదారిని కూడా ఆక్రమించుకొని వ్యాపారాలు కొనసాగిస్తుండడంతో 50 అడుగుల రహదారి మధ్యలో డివైడర్ కూడా కలిగి ఉండడంతో 30 అడుగుల కే పరిమితం కావడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు... వ్యాపారస్తులు తమ వ్యాపార సౌలభ్యం కొరకు రోడ్డును ఆక్రమించుకొని షాపులలో ఉంచవలసిన సామాగ్రిని రోడ్డుపైనే ఉంచి వ్యాపారాలు కొనసాగిస్తున్నాం తో ఈ ప్రధాన రహదారిలో ట్రాఫిక్ సమస్య కూడా అధికమవుతుంది అంటూ పలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా చీపురుపల్లి వంశీ విష్ణు థియేటర్ జంక్షన్ నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు రోడ్డు పక్కన గల ప్రధాన కాలువలు కనిపించకుండా సిమెంట్ పలకలతో కప్పేయడంతో రోడ్డు కూడా ఆక్రమణకి గురి కావడంతో వాహన చోదకులు ఇబ్బందులు గురవుతున్నారు. అంతేకాకుండా కొన్ని సమయాల్లో ఇరుకు రహదారి కారణంగా వాహన చోదకులు ప్రమాదాలు గురవుతున్నట్లు పలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు రోడ్డు ఆక్రమణకి గురైనప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు అంటూ పలువురు ఆరోపిస్తున్నారు. స్థానిక రాజకీయ అండదండలతో వ్యాపారస్తులు యదేచుగా రహదారి ఆక్రమణ చేస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఆర్ అండ్ బి అధికారులు కూడా రహదారిని ఆక్రమించుకున్న వ్యాపారస్తులు పైన చర్యలు తీసుకోకుండా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. వ్యాపారస్తులు రహదారితో పాటు ప్రధాన కాలువను కూడా బలమైన సిమెంట్ పలకలతో కప్పి వేయడంతో పట్టణం నుండి బయటకు పోవలసిన మురికి నీరు సక్రమ మార్గంలో వెళ్లకపోవడంతో పట్టణ పరిధిలో ఎక్కడికక్కడ మురికి కోపాలు పెరిగిపోతున్నాయంటూ పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మురికి కోపాలు పెరిగిపోవడం కారణంగా అంటూ రోగాలతో పాటు వైరల్ జ్వరాలు కూడా ప్రబోలుతున్నాయంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పట్టణ ప్రధాన రహదారిలోనే కాలువల పేరుకుపోవడంతో మురికి కోపాలు ఎక్కువైనందున జ్వరాలు కూడా పట్టణంలో విజృంభించాయి అంటూ పలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆంజనేయ పురం నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు రోడ్డుకు ఇరువైపులా కాలువల్లో మురికి పేరుకుపోవడంతో వాటిని పరిశుభ్రం చేయదానికి పంచాయతీ సిబ్బంది సైతం తలమునకలవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఆర్ అండ్ బి, పోలీస్ శాఖ, పంచాయతీ అధికారులు సంయుక్తంగా ఆక్రమణకు గురైన రహదారితో పాటు పేరుకుపోతున్న మురికి కోపాలు తొలగించడానికి చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. అంతేకాకుండా కబ్జాకు గురైన రోడ్డు కారణంగా రోజురోజుకీ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలతో పాటు ప్రమాదాల నివారణ పట్ల పోలీస్ అధికారులు కూడా దృష్టి సారించాలని పలువురు సూచిస్తున్నారు.. పాలకుల సైతం ఆక్రమణ గురైన రహదారితోపాటు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు పట్ల దృశ్య సారించి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

అయినాడలో భారీ అన్న సమారాధన

విశాలాంధ్ర -డెంకాడ: మండలంలోని చింతలవలస ఐదో బెటాలియన్ ఎదురుగా ఉన్న అయినాడ గ్రామంలో ఆదివారం భారీ అన్న సమాధాన కార్యక్రమం జరిగింది. వినాయక నవరాత్రుల్లో భాగముగా గ్రామ పెద్దలు మామిడి శివరామకృష్ణ, కోరాడ పాపారావు, కోరాడ రామేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అయినాడతోపాటు చుట్టుపక్క గ్రామాల నుంచి భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

యూనియన్ బ్యాంకు ఆద్వర్యంలో స్వచ్ఛ భారత్

విశాలాంధ్ర-విజయనగరం: విజయ నగరం పట్టణంలోని యూనియన్ బ్యాంకు వివిధ శాఖలలో పనిచేస్తున్న బ్యాంకు అధికారులు, సిబ్బంది ఆదివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టారు.స్థానిక. పెద్ద చెరువు" చుట్టుప్రక్కల ఉన్న చెత్తని ఊడ్చి పిచ్చి మొక్కలని తొలగించారు. చెరువు చుట్టుప్రక్కల అనేక ప్లాస్టిక్ వ్యర్థాలని తొలగించి, చేరువు పరిసరాలని శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా మయూరీ జంక్షన్ నుండి రైల్వే స్టేషన్ మీదుగా సీఎంఆర్ షాపింగ్ మాల్ వరకూ బ్యాంకు అధికారులు, సిబ్బంది వాకథన్ ని నిర్వహించారు.ఈ కార్యాక్రమంలో బ్యాంకు రిజీనల్ మేనేజర్ నరేష్ణి డ్యూటీ రీజినల్ మేనేజర్ హరిప్రసాద్, శ్రీనివాసు, సీనియర్ మేనేజర్ మల్లేశ్వరరావు యూనియన్ నాయకులు నాగరాజు,మురళీ శ్రీనివాస్,శ్రావణ్, వివిధ శాఖల మేనేజర్లు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచేందుకే జమిలి ఎన్నికలు

సీపీఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ

విశాలాంధ్ర - బొబ్బిలి : నియంతృత్వ పాలనకు, ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచేందుకు జమిలి ఎన్నికలు అమలుకు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కుట్ర పన్నుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. పట్టణంలోని ఆదివారం పట్టణ కార్యదర్శి పి.శంకరరావు అధ్యక్షతన సీపీఎం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. బీజేపీ నియంతృత్వ పాలన కోసమే ఒకే దేశం, ఒకే ఎన్నిక నినాదాన్ని తెరపైకి తీసుకువచ్చారని విమర్శించారు. జమిలి ఎన్నికలకు సీపీఎం వ్యతిరేకమన్నారు. దేశ సంపదను కార్పోరేట్ సంస్థలకు దోచి పెడుతున్నారని విమర్శించారు. ప్రజలపై భారాలు వేసి కార్పోరేట్ సంస్థలకు రాయితీలు ఇవ్వడంతో పాటు బ్యాంక్ రుణాలను మాఫీ చేసి దేశ సంపదను ధారాదత్తం చేస్తున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటంచేయాలని పిలుపునిచ్చారు. సీతారాం ఏచూరి అంతర్జాతీయ రాజకీయాలకు, సీపీఎంకు తీవ్ర నష్టమని ఆవేదన వ్యక్తం చేశారు. నిరంతరం ప్రజా సమస్యలపై అధ్యయనం చేసి పోరాటం చేసిన మార్క్సిస్టు మేధావి సీతారాం ఏచూరి అన్నారు. గ్రోత్ సెంటర్లో కార్మికుల హక్కులను అమలుచేయడం లేదని విమర్శించారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు, స్కిమ్ వర్కర్స్ సమస్యలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలపై భారాలు వేసి దోపిడీచేస్తుందని విమర్శించారు. బీజేపీ ప్రజా సమస్యలను పట్టించుకోకుండా మతోన్మాదాన్ని రెచ్చగొడుతుందని విమర్శించారు. అసమానతలు పెరిగిపోతున్న బీజేపీ పాలకులకు పట్టడం లేదన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసి రైతులకు గిట్టుబాటు ధరలు ఇవ్వడం లేదన్నారు. దోపిడీ రహిత సమాజం నిర్మాణం కోసం ప్రజలు ముందుకురావాలన్నారు. లౌకికతత్వాన్ని కాపాడుకోవాలన్నారు. రైతులు పోరాటంతోనే ఉత్తరాది రాష్ట్రాలలో బీజేపీకు ఘోర పరాజయం పాలైందన్నారు. బీజేపీ విధానాలకు, ప్రజలపై భారాలకు వ్యతిరేకంగా అన్నివర్గాల ప్రజలు ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టివి రమణ మాట్లాడుతూ టీడీపీ వంద రోజులు పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. దేశ ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే సమస్యలను పక్కదారిపట్టించేందుకు జమిలి ఎన్నికలను తెర పైకి తెచ్చిందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేస్తున్న టీడీపీ నోరు విప్పడం లేదన్నారు. వైసీపీ హయాంలో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై నోరు విప్పిన జనసేన, టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత నోరు విప్పకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. గ్రోత్ సెంటర్లో పారిశ్రామిక అభివృద్ధిచేయాలని, మూతపడిన జ్యూట్, చక్కెర పరిశ్రమలను తెరిపించి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి ఆశయ సాధనకు పోరాటం చేసేందుకు సమావేశంలో తీర్మానం చేశారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి ఎస్.గోపాలం, రామభద్రపురం, బాడంగి మండల కార్యదర్శులు బి.శ్రీనివాసరావు, సురేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇది ప్రజా సంక్షేమ ప్రభుత్వం...

విశాలాంధ్ర-వంగర : వంగర గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం రెండవ రోజు కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు ప్రారంభించారు.కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి100 రోజుల్లో చేపట్టిన సంక్షేమ పథకాలు గురించి ఇంటింటికి వెళ్లి వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.అనంతరం ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ సభ్యులు బి.వాసుదేవరావు నాయుడు, రాజాం నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు మజ్జి గణపతి మాట్లాడుతూ ఇది ప్రజా సంక్షేమ ప్రభుత్వమని అన్నారు. 100 రోజుల్లోనే ప్రజలచేత “ఇది మంచి ప్రభుత్వం” అని అనిపించుకున్నది కూటమి ప్రభుత్వం అని అన్నారు.100 రోజుల్లో పాలనలో ప్రజా సంక్షేమ పాలన కూటమి ప్రభుత్వానికి మాత్రమే చెల్లిందన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేసి ప్రజల ఆస్తులకు ముఖ్యమంత్రి చంద్రబాబు రక్షణ కల్పించారన్నారు.గత వైసీపీ పాలకులు అభివృద్ధిని గాలికి వదిలేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బెవర సాయి రాం, వంగర గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా ఉమాశంకర్

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్ : రాష్ట్ర విభజన అనంతరం చతికిల పడిన కాంగ్రెస్ పార్టీని మళ్లీ దాడిలో పెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం కంకణం కట్టుకుంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పార్టీ పూర్వ వైభవాన్ని తీసుకువచ్చేందుకు రాహుల్ గాంధీ నాయకత్వంలో నడిచేందుకు పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతం చేయనున్నందుకు పార్టీ వైయస్ షర్మిల రెడ్డి తెలిపారు ఈ మేరకు ఆమె ఆదివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ 25 జిల్లాలకు ఇన్చార్జిలను నియమించినట్లు తెలిపారు. అందులో భాగంగా విజయనగరం జిల్లాకు గంగిశెట్టి ఉమాశంకర్, పార్వతిపురం మన్యం జిల్లాకు %ం ఎ% శ్రీనివాస్ ను నియమించారు. వీరు క్షేత్రస్థాయి నుంచి పార్టీ బలోపేతం కోసం జిల్లా నాయకత్వంతో కలిసి ముందుకు వెళ్తారని పేర్కొన్నారు.

ప్రేక్షకులను అలరించిన రామరాజ్యం బుర్రకథ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పట్టణంలోని తోటపాలెం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో ఆదివారం సాయంకాలం ప్రదర్శించిన రామ రాజ్యం బుర్రకథ ప్రేక్షకులను అలరించింది. విజయనగరం పట్టణం కాళ్ల నాయుడు మందిరం ఏరియా కాళ్ల అప్పారావు కు చెందిన మజ్జిగౌరి బుర్రకథ దళం ఈ రామరాజ్యం బుర్రకథను ప్రదర్శించి ప్రేక్షకుల మన్ననలు పొందారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో జరుగుతున్న పవిత్రోత్సవాలను పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ బుర్రకథ బృందంలో వాణికుమారి, ఈశ్వరమ్మ వంతలుగా వ్యవహరించగా హార్మోనియం పై శివకుమార్, డోలకపై రాంబాబులు వాయిద్య సహకారం అందించారు. బుర్రకథ అద్యంతం శ్రీరామ చరితం లోని ఘట్టాలను వివరిస్తూ మధ్యలో ఆలపించిన భక్తి గీతాలు ప్రేక్షకుల మెప్పు ను పొందాయి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎం.వి.ఎస్.భగవాన్ మాట్లాడుతూ ఈ పవిత్రోత్సవాల్లో భాగంగా బుర్రకథను ఏర్పాటు చేశామని తెలిపారు. ఆలయంలో జరుగుతున్న ఉత్సవాలకు భక్తులంతా విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి కె.వి.రమణాజీ, ప్రతినిధులు భీమ్ సింగ్, ఉమాశంకర్, విజయ్ కుమార్, ఎస్. శ్రీనివాసరావు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మహాకవి గురజాడ 162వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సంస్కార భారతి విజయనగరం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ధర్మపురి మార్గం అమర్ అంగ్ల పాఠశాలలో మహాకవి గురజాడ 162వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పాల్గొన్న నిర్వాహకులు శేఖర్ ,భోగరాజు సూర్య లక్ష్మి, సావిత్రి కుమారి, సాలూరు సంతోషి ముందు గా గురజాడ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం గురజాడ సమాజానికి సాహిత్యపరంగా చేసిన సేవలు విద్యార్థులకు తెలిపారు.అనంతరంగురజాడ వారి వారసురాలు గురజాడ ఇందిరను సంస్కారభారతి శాలువా సన్మానించి జ్ఞాపికందజేసింది. విద్యార్థులకు మూడవతరగతి వారికి గురజాడ వేషధారణ, 4,5,6, తరగతుల వారికి గురజాడ పద్యాలు, పాటలు, 7, 8, 9 తరగతుల వారికి గురజాడ గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. పోటీల పాల్గొన్న వారికి ప్రశంసాపత్రాలు అందజేశారు.

చేపల వర్తకులపై ఆకస్మిక దాడులు, కేసులు

విశాలాంధ్ర-విజయనగరం రూరల్: ఆదివారం విజయ నగరం పట్టణంలో పలు కూడళ్ళ వద్ద లీగల్ మెట్రాలజీ అధికారులు చికెన్ /మటన్ మరియు చేపల వర్తకులపై ఆకస్మికంగా తనిఖీలు చేపట్టి చట్టవిరుద్ధమైన తూనిక రాళ్ళ వినియోగించి వినియోగదారులను మోసగించుచున్న ఐదుగురు చేపల వర్తకులపై కేసులు నమోదు చేశారు. ఇంకోసారి గానీ ఇటువంటి మోసాలు చేసిన యెడల భారీగా అపరాధ విధిస్తామని లేదా క్రిమినల్ కేసులు నమోదుచేసి జైలుకు పంపుతామని వర్తకులను హెచ్చరించారు. అదేవిధంగా వినియోగదారులు కూడా మోసాల పట్ల అవగాహన కలిగియుండాలని దానికొరకు నెలలో రెండు చోట్ల అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తూకంలో లేదా కొలతల్లో ఎక్కడైనా మోసాలు గుర్తించిన యెడల తమ శాఖకు తెలుపవచ్చని ఇన్స్పెక్టర్ యం. దామోదర నాయుడు అన్నారు.

పుస్తక పఠనం.. మస్తిష్క వికాస సాధకం

ఆశయ రూరల్ లైబ్రరీ అధ్యక్షుడు రెడ్డి రమణ

విశాలాంధ్ర-గరివిడి : మండలంలో కుమారం గ్రామంలో ఆశయ యూత్ అసోషియేషన్ ఆశయ.రూరల్. లైబ్రరీ ఆధ్వర్యంలో మొబైల్. బైక్ లైబ్రరీ పర్యటన విద్యార్థులకు పుస్తక పఠనం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ మాట్లాడుతూ ప్రస్తుతం కాలంలో పుస్తక పఠనం పై విద్యార్థులలో చైతన్యం తీసుకురావడానికి కృషి చేస్తున్నాం అని పుస్తక పఠనం అమ్మలా లాలిస్తుంది. నాన్నలా ఆదరిస్తుంది. గురువులా హితబోధ చేస్తుంది. ఒంటరితనంలో స్నేహితుడిలా అక్కున చేర్చుకుంటుంది. బాధపడే వారిని ఓదారుస్తుంది. అలసిన మనసులను సేద తీరుస్తుంది. అందుకే పుస్తకం అనితరమైన ఆయుధంగా, నేస్తంగా అన్ని తరాల వారిని అలరిస్తున్నది. ‘మంచి పుస్తకం ఓ మంచి ప్రాణస్నేహితుడి’తో సమానం అన్నారు.

పశువుల కోసం వెళ్లిన రైతు

గోస్తనీ నదిలో రైతు గల్లంతు

విశాలాంధ్ర-జామి: మండల కేంద్రమైన జామిలో గోస్తనీ నదిలో పశువుల కోసం వెళ్లిన ఓ రైతు గల్లంతైన సంఘటన ఆదివారం సాయంత్రం జరిగింది. జామికి చెందిన కొత్తలి దేవుడు(64) జామి -కొట్టం రోడ్ లో ఉన్న తన కల్లాలలో పశువులను మేపుతుండగా గోస్తని నదికి మరోవైపు పశువులు వెళ్లిపోయాయి. వాటిని తీసుకువచ్చేందుకు నదిలో దిగిన దేవుడు నదిలో గోతిలో పడి వెంటనే గల్లంతయ్యాడు. ఈ విషయం సమీపంలో ఉన్న మరి కొందరు చూసి వెంటనే వెతకడం ప్రారంభించారు. అయినా అతని ఆచూకీ దొరకలేదు. మాజీ జెడ్పిటిసి బండారు పెద్దబాబు ఈ విషయం తెలుసుకొని వెంటనే నది వద్దకు వచ్చి గల్లంతైన దేవుడును గుర్తించేందుకు అనేక ప్రయత్నాలు చేశారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారికి, జామి పోలీసులకు సమాచారం అందించారు. చీకటి పడటంతో గజ ఈతగాళ్లు సైతం వెతకలేమని ఒడ్డుకు చేరారు. దీంతో సోమవారం తెల్లవారుజామున వెతికేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.